చౌడాపూర్‌లో లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి చెక్కులను అందజేస్తున్న పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి

అర్హులందరికీ కల్యాణలక్ష్మి అందిస్తాం

● పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి ● చౌడాపూర్‌లో లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ

కులకచర్ల, ఆగస్టు 17 : అర్హులందరికీ కల్యాణలక్ష్మి పథకాన్ని వర్తింపజేస్తామని పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి అన్నారు. శనివారం చౌడాపూర్ మండల కేంద్రంలో తహసీల్దార్ ప్రభులు ఆధ్వర్యంలో ఆయన లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను పంపిణీ చేసి మాట్లాడారు. ప్రభుత్వం పేదలకు సంక్షేమ పథకాలను అందించి ఆదుకుంటున్నదన్నారు.
రైతులకు రూ. రెండు లక్షల వరకు రుణమాఫీ చేసిన ప్రభుత్వం తిరిగి రైతులకు రుణాలు అందించేందుకు చర్యలు తీసుకుంటుందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు గ్రామాల్లో అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అం దేలా చూడాలన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అశోక్‌కుమార్, డీసీసీ ఉపాధ్యక్షుడు భీంరెడ్డి. నాయకులు నాగరాజు, భారత్‌కుమార్, పెంటయ్య, వెంకటేశ్, శివరాంనాయక్, రవీనాయక్, చౌడాపూర్ మండలానికి చెందిన నాయకులు కార్యకర్తలు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

బంగ్లాదేశ్‌లో హిందువులపై దాడులు ఆపాలి

కులకచర్లలో అన్ని పార్టీల ఆధ్వర్యంలో చేపట్టిన బంద్ సక్సెస్

కులకచర్ల పెద్ద గేట్ చౌరస్తాలో హిందూ ఐక్యవేదిక ఆధ్వర్యంలో నిరసన తెలుపుతున్న వివిధ పార్టీల నాయకులు, హిందూ ఐక్యవేదిక సభ్యులు

కులకచర్ల, ఆగస్టు 17: బంగ్లాదేశ్‌లో హిందువులపై జరుగుతున్న దాడులను ఖండిస్తూ శనివారం మండల కేంద్రంలో నిర్వహించిన బంద్ ప్రశాంతమైంది. మండలంలోని హిందూ ఐక్యవేదిక , అన్ని పార్టీల నాయకులు కులకచర్ల గ్రామ పంచాయతీ హనుమాన్ ఆలయం నుంచి ఊరేగింపుగా కులకచర్ల పెద్ద గేటు వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. కులకచర్ల పెద్ద గేట్ చౌరస్తాలో పలువురు మాట్లాడుతూ బంగ్లాదేశ్‌లో హిందువులపై జరుగుతున్న దాడులను ఆపాలని..లేకుండా తగిన మూల్యం తప్పదని హెచ్చరించారు. అదేవిధంగా ఉదయం నుంచి సాయంత్రం వరకు స్థానికులు వ్యాపార, వాణిజ్య సంస్థలను మూసి వేసి బంద్‌కు సహకరించారు. ర్యాలీలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ప్రహ్లాద్‌రావు, డీసీసీ ఉపాధ్యక్షుడు భీంరెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సేరి రాంరెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు ఆంజనేయులు, హిందూ ఐక్యవేదిక నాయకులు వెంకటయ్యగౌడ్, మహిపాల్, లక్ష్మీకాంత్ రావు, కృష్ణయ్యగౌడ్, వెంకటయ్య గౌడ్, హరికృష్ణ, వినోద్, ఆనంద్, సంగప్ప, బాలకృష్ణ, కులకచర్ల మండలంలోని హిందూ ఐక్యవేదిక సభ్యులు, వివిధ గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

బాల్యదశ నుంచే నైపుణ్యాన్ని సాధించాలి

సన్మానం పొందిన విద్యార్థితో ఉపాధ్యాయ బృందం

పెద్దేముల్, ఆగస్టు 17 : బాల్య దశ నుంచే విద్యార్థులు తమకు నచ్చిన విషయాల్లో నైపుణ్యం సాధించి జీవితంలో ఉన్నతంగా ఎదగాలని పెద్దేముల్ జడ్పీహెచ్ఎస్ ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయుడు నరేందర్‌రెడ్డి అన్నారు. పాఠశాలలో పదోతరగతి చదువుతున్న విద్యార్థి షాహెద్ 'స్వచ్ఛదనం-పచ్చదనం' అనే అంశంపై నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో ప్రథమ స్థానం పొంది పంద్రాగస్టు వేడుకల్లో శాసనసభాపతి గడ్డం ప్రసాద్‌కుమార్, వికారాబాద్ కలెక్టర్ ప్రతీక్ జైన్ చేతుల మీదుగా నగదు బహుమతిని పొందాడు. ఈ సందర్భంగా శనివారం పాఠశాలలో ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయుడు నరేందర్‌రెడ్డి, ఉపాధ్యాయ బృందంతో కలిసి ఆ విద్యార్థిని ఘనంగా సన్మానించి హంసధ్వని కవితాసంపుటిని బహూకరించారు. పెద్దేముల్ గ్రామానికి, పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకొచ్చారని కొనియాడారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీధర్, యాదగిరి, సంధ్యారాణి, జయశ్రీ, అనిత, కవిత, శిరీషాదేవి, అనురాధ, నజీర్, రవికుమార్, ప్రతిభా భారతి, సవిత, ఇస్మాయిల్, విద్యార్థులు పాల్గొన్నారు.

గ్రామాల్లో పారిశుధ్య పనులు చేపట్టాలి

కులకచర్ల, ఆగస్టు 17 : గ్రామాల్లో పారిశుధ్య పనులను పకడ్బందీగా చేపట్టాలని కులకచర్ల ఎంపీవో కరీం అన్నారు. శనివారం ఆయన మండలంలోని వాల్యానాయక్‌తండా, పటేల్‌చెరువుతండా, దాస్యానాయక్‌తండా పంచాయతీల ను తనిఖీ చేశారు. ఈ సం దర్భంగా ఆయన మాట్లాడుతూ.. పరిసరాల శుభ్రతకు అధిక ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. పరిసరాలు బాగుంటేనే గ్రామస్తులు వ్యాధుల బారిన పడకుండా ఉంటారన్నారు. గ్రామాల్లోని నర్సరీలు, పల్లె ప్రకృతి వనాల్లోని పిచ్చి మొక్కలను ఎప్పటికప్పుడు తొలగించి శు భ్రంగా ఉంచాలని..తండాల్లోని పరిసరాలు దుర్వాసన వెదజల్లకుండా బ్లీచింగ్ పౌడర్‌ను చల్లాలని సిబ్బందికి సూచించారు. ప్రభుత్వ పాఠశాలలు, కార్యాలయాల్లో మొక్కలు నాటాలన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది, ప్రధానోపాధ్యాయులు లాల్యానాయక్ పాల్గొన్నారు.

నూతన గ్రామ పంచాయతీగా దీప్లానాయక్‌తండా

ఆనందం వ్యక్తం చేస్తున్న స్థానికులు

కులకచర్ల, ఆగస్టు 17 : మండలంలోని సాల్వేడ్ గ్రామ పంచాయతీ పరిధిలోని దీప్లానాయక్ తండాను గ్రామ పంచాయతీగా గుర్తించడంతో తండావాసులు శనివారం సీఎం రేవంత్‌రెడ్డి, పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి చిత్రపటాలకు క్షీరాభిషేకం చేశారు. తమ తండాను పంచాయతీగా గుర్తించడంపై ఆనందం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు సల్వేడ్ విఠల్, మాజీ ఎంపీటీసీ మాణిక్యమ్మ, గ్రామస్తులు సురేశ్, రాములు, దశరథ్ పాల్గొన్నారు.

పెసర పంట దిగుబడి అంచనా

దోమ, ఆగస్టు 17 : రైతులు అధిక దిగుబడి వచ్చే పంటలను సాగు చేయాలని మండల గణాంకాధికారి సందీప్‌రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని బుద్లాపూర్ గ్రామానికి చెందిన పాండు, ఉషానాయక్ సాగు చేసిన పెసర పంటను ఆయన మహిళా రైతు ఉషతో కలిసి పరిశీలించి దిగుబడిని అంచనా వేశారు. పొలంలో ఐదు మీటర్ల పొడవు, వెడల్పుతో కొలతలు తీసుకొని పంట నూర్పిడి చేయగా 2.050 గ్రాముల దిగుబడి వచ్చింది. దీని ఆధారంగా ఎకరం పొలంలో 2 నుంచి 3 క్వింటాళ్ల దిగుబడి వస్తుందన్నారు.

నేడు పాపన్న జయంతి

బొంరాస్‌పేట, ఆగస్టు 17 : సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ జయంతిని ఆదివారం మండలంలోని తుంకిమెట్లలో గౌడసంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు మండల గౌడ సంఘం అధ్యక్షుడు శేఖర్‌గౌడ్ ఓ ప్రకటనలో పేర్కొన్నారు. మండలంలోని గౌడ సంఘం సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని సక్సెస్ చేయాలన్నారు.

నిందితుడిని శిక్షించాలి

● కోల్‌కతాలో వైద్య విద్యార్థిని హత్యాచార ఘటనపై మండిపడిన వికారాబాద్ జిల్లాలోని వైద్యులు, నాయకులు, విద్యార్థులు

● ఓపీ సేవలు బంద్ చేసి వైద్యుల నిరసన
● దిష్టిబొమ్మల దహనాలు

తాండూరులో ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వైద్యుల నిరసన ర్యాలీ

ఓపీ సేవలు బంద్ చేసి..

తాండూరు, ఆగస్టు 17 : కోల్‌కతాలో వైద్య విద్యార్థిని హత్యాచార ఘటనపై తాండూరులో డాక్టర్లు, నేతలు, విద్యార్థులు భగ్గుమన్నారు. వైద్యురాలిపై హత్యాచారాన్ని నిరసిస్తూ శనివారం తాండూరులో వైద్యసిబ్బంది ఓపీ సేవలు బంద్ చేసి.. పట్టణంలోని ప్రధాన రోడ్లపై నిరసన తెలిపి.. నిందితుడి దిష్టి బొమ్మను దహనం చేశా రు. డాక్టర్లకు ఆస్పత్రులు, క్యాంపసుల్లో భద్రత కల్పించాల్సిన బాధ్యత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఉందన్నా రు. ఈ దుశ్చర్యకు పా ల్పడిన నిందితుడిని కఠినంగా శిక్షించి ఉరి తీయా లంటూ డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఆర్‌బీవో ఎల్ సీఈవో శ్రీనివాస్‌రెడ్డి, విద్యార్థి సంఘం నాయకుడు దీపక్‌రెడ్డి, వైద్యులు, నర్సులు పాల్గొన్నారు.

నిందితుడిని ఉరి తీయాలి

పరిగిలో నిరసన ర్యాలీ నిర్వహిస్తున్న వైద్యులు

పరిగి, ఆగస్టు 17 : కోల్‌కతాలో వైద్య విద్యార్థినిపై హత్యాచారాన్ని నిరసిస్తూ శనివారం వైద్యులు రోడ్డెక్కారు. ఇండియన్ మెడికల్ అసోసియేషన్, రక్షిత ఎక్స్‌పీరియన్స్ మెడికల్ ప్రాక్టీషర్స్ అసోసియేషన్ల ఆధ్వర్యంలో వైద్యసేవలు బంద్ చేసి పట్టణంలోని కొడంగల్ క్రాస్‌రోడ్డు నుంచి బస్టాండ్ వరకు నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు వైద్యులు మాట్లాడుతూ ట్రైనింగ్ వైద్యురాలిపై హత్యాచారానికి ఒడిగట్టిన వారిని ఉరి తీయాలని డిమాండ్ చేశారు. ఇలాంటి ఘటనలు పునరావృ తం కాకుండా వైద్యులకు రక్షణ కల్పించాలన్నారు. నిరసనలో డీసీహెచ్‌వో డాక్టర్ ప్రదీప్‌కుమార్, ఐఎంఎ పరిగి అధ్యక్షుడు డాక్టర్ దేవేందర్‌రెడ్డి, వైద్యులు రత్నం, అంబప్రసాద్, సౌజన్య, ప్రసన్న, తేజస్విని, వీణ, ప్రైవేట్ వైద్యులు, ఆర్ఎంపీలు తదితరులు పాల్గొన్నారు.

వైద్యులకు రక్షణ కరువైంది

డిప్యూటీ డీఎం హెచ్‌వో డాక్టర్ రవీంద్రయాదవ్

కొడంగల్, ఆగస్టు 17 : ప్రాణాలను కాపాడే వైద్యులకే రక్షణ కరువైందని డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ రవీంద్రయాదవ్ అన్నారు. కోల్‌కతాలోని ఓ దవాఖానలో జరిగిన ఘటనను నిరసిస్తూ శనివారం ఆరోగ్య సిబ్బంది ర్యాలీ నిర్వహించి అంబేద్కర్ కూడలిలో కొవ్వొత్తు లు వెలిగించారు. ఈ సం దర్భంగా ఆయన మాట్లాడుతూ కోల్‌కతా మహానగరంలోని ఓ దవాఖానలో ఓ వైద్యురాలిని అమానుషంగా హత్య చేయడాన్ని ఖండించారు. ప్రాణాలను కాపాడే వైద్యులకే రక్షణ లేకుంటే వైద్యులు రోగుల ప్రాణాలను ఏ విధంగా కాపాడుతారని, భయం భయంగా విధులను నిర్వర్తించే పరిస్థితి వచ్చిందన్నారు. ఇలాంటి ఘటనలు మరో చోట పునరావృతం కాకుండా నిందితుడిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ నిరసనలో పట్టణంలోని ప్రభుత్వ, ప్రైవేట్ వైద్యులు, నర్సులు, ల్యాబ్ అసిస్టెంట్లు, మెడికల్ నిర్వాహకులు పాల్గొని మృతి చెందిన వైద్యురాలికి కొవ్వొత్తులతో నివాళి ఘటించారు. ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతున్ని ప్రార్థించారు.

అంబేద్కర్ కూడలిలో వైద్యుల నిరసన

చేతిపంపుల వద్ద బట్టలు ఉతకొద్దు

బట్టలు ఉతకొద్దని మహిళలకు సూచిస్తున్న ఎంపీడీవో యాదయ్య

బషీరాబాద్, ఆగస్టు 17 : చేతి పంపుల వద్ద శుభ్రంగా ఉంచాలని, బట్టలు ఉతకొద్దని ఎంపీడీవో యాదయ్య అన్నారు. శనివారం ఆయన మండలంలోని నీళ్లపల్లి గ్రామాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా స్థానికులు చేతిపంపులు పని చేయడంలేదని ఆయన దృష్టికి తీసుకెళ్లారు. ఎంపీడీవో మాట్లా డుతూ.. ఎమ్మెల్యే సూచనల మేరకే గ్రామాన్ని సందర్శించినట్లు చెప్పారు. చేతిపంపులకు మరమ్మతులు చేయిస్తామని.. గ్రామంలో చెత్తను ఎక్కడ పడితే అక్కడ వేయొద్దని సూచించారు. అనంతరం పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రాన్ని సందర్శించి సమస్యలు తెలుసుకున్నారు. మురుగు కాల్వలను ఎప్పటికప్పుడు శుభ్రం చేయించాలని పంచాయతీ కార్యదర్శి ఆదేశించారు.

అంతర్ జిల్లా నేరస్తుడి అరెస్టు

● 2 తులాల బంగారం, రూ.95వేల నగదు స్వాధీనం
● వివరాలు వెల్లడించిన వికారాబాద్ ఎస్పీ నారాయణరెడ్డి

వికారాబాద్, ఆగస్టు 17: ప్రజల దృష్టి మళ్లించి చోరీలకు పాల్పడుతున్న అంతర్ జిల్లా నేరస్తుడిని అరెస్టు చేసినట్లు వికారాబాద్ ఎస్పీ నారాయణరెడ్డి తెలిపారు. శనివారం ఎస్పీ కార్యాలయంలో జరిగిన మీడియా సమావేశంలో ఆయన వివరాలు వెల్లడించారు. 11.09.2023న కరణ్‌కోట్ ఠాణా పరిధిలో..12.08.2024న బషీరాబాద్ ఠా ణా పరిధిలో జరిగిన చోరీలను కొడంగల్ మండలంలోని నాగారం గ్రామానికి చెందిన అడవి మీద నర్సింహులు చేసినట్లు సీసీటీవీ పుటేజీలను పరిశీలించగా తెలిసిందన్నారు. అతడిని అదుపులోకి తీసుకుని విచారించగా కరణ్‌కోట్, బషీరాబాద్ ఠాణాలతోపాటు నారాయణపేట జిల్లా కోస్గి ఠాణా పరిధిలో నూ ఓ నేరం చేసినట్లు ఒప్పుకున్నారన్నారు. 11.09.2023న ఫిర్యాదుదారుడి మామ హనుమప్ప నుంచి రెండు తులాల బంగారు ఆభరణాన్ని తస్కరించగా..12.08.2024న బషీరాబాద్ మండలంలోని పర్వతపల్లి గ్రామానికి చెందిన తలారి కాషప్ప దక్కన్ గ్రామీణ బ్యాంకులో రూ.35 వేలు క్రాప్ లోన్ తీసుకుని ఇంటికి వెళ్తుండగా..అతడికి మాయమాటలు చెప్పి, మద్యం తాగించి ఆ మొ త్తాన్ని చోరీ చేశాడు.
అదేవిధంగా ఆగస్టు 11న జుట్టు నర్సింహులు అనే వ్యక్తి ఎడ్లను కొనేందుకు నారాయణపేట జిల్లా కోస్గి మార్కెట్‌కు వెళ్లగా.. అక్కడ ఉన్న ఎడ్లను చూపించి.. ఆ ఎడ్లు నావేనని తీసుకు పో అని చెప్పి రూ.60 వేలు తీసుకొని అక్కడి నుంచి ఉడాయించాడు. దీంతో నిందితుడి నుంచి మూడు కేసుల్లో 2 తులాల బంగారం, రూ.95వేలు నగదు, అతడు ఉపయోగించిన బైక్‌ను సీజ్ చేశామన్నారు. కేసును ఛేదించిన సీసీఎస్ ఇన్‌స్పెక్టర్ బలవంతయ్య, కరణ్‌కోట్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ అశోక్, కరణ్‌కోట్ ఎస్ఐ విఠల్‌రెడ్డి, హెడ్ కానిస్టేబుళ్లు చెన్నయ్యగౌడ్, గోవిందప్ప, కానిస్టేబుళ్లు కృష్ణారెడ్డి, అంజప్ప, సత్తయ్య, రాఘవేందర్‌రెడ్డి, రామకృష్ణలను అభినందించి రివార్డులు అందించారు.

విద్యుదాఘాతంతో రెండు ఎద్దుల మృతి

మర్పల్లి, ఆగస్టు 17 : విద్యుదాఘాతంతో రెండు ఎద్దులు మృతి చెందాయి. ఈ ఘటన మండల కేంద్రంలో శనివారం సాయంత్రం జరిగింది. గ్రామస్తులు తెలిపిన ప్రకారం.. మండల కేంద్రానికి చెందిన రియాజుద్దీన్ శనివారం ఉదయం తన రెండు ఎద్దులను మేపేందుకు పొలానికి తీసుకెళ్లాడు. సా యంత్రం ఇంటికి వస్తున్న క్రమంలో బూర్గుగడ్డ సమీపంలో ఉన్న ట్రాన్స్‌ఫార్మర్ వద్ద కరెంట్ షాక్ తగిలి అక్కడికక్కడే మృతి చెందాయి. వాటి విలువ సుమారు రూ. లక్షా30 వేల వరకు ఉంటుందని కన్నీటి పర్యంతమయ్యాడు. ప్రభుత్వం ఆదుకోవాలని కోరుతున్నాడు.

ఉపాధి పనులపై సామాజిక తనిఖీ

బంట్వారం,(కోట్‌పల్లి): గ్రామీణ ఉపాధి హామీ పథకంలో 2022-23 ఆర్థిక సంవత్సరంలో జరిగిన రూ 6.94 కోట్ల పనులకు అధికారులు సామాజిక తనిఖీ నిర్వహించారు. శనివారం మండల పరిషత్ కార్యాలయం వద్ద సామాజిక తనిఖీ డీఆర్‌డీవో శ్రీనివాస్, అంబు డ్స్‌మన్ రాములు సమక్షంలో జరిగింది. ఇందులో మండలంలో 18 గ్రామ పంచాయతీలుం డగా ఆయా గ్రామాల్లో మళ్లింపు కాల్వల నిర్మాణం, అవెన్యు ప్లాంటేషన్, భూముల చదును తదితర పనులు చేపట్టారు. అయితే పలు గ్రామాల్లో ఎఫ్ఏలు నిర్వహించిన మస్టర్లు సక్రమంగా లేవని సామాజిక తనిఖీ బృందం తేల్చింది. కార్యక్రమంలో ఇంచార్జ్ ఎంపీడీవో డానియల్, ఏపీవో ఎలీషా పాల్గొన్నారు.

ఆవుకు అంత్యకియలు

బషీరాబాద్, ఆగస్టు 17 : సొంత వారు అనారోగ్యానికి గురైతే వదిలేసి వెళ్లే ఈ రోజుల్లో అనారోగ్యంతో మృతి చెందిన ఆవుకు అంత్యక్రియలు నిర్వహించి, గోమాతపై ఉన్న ప్రేమను చాటుకున్నది ఓ రైతు కుటుంబం. మండలంలోని మంతటి గ్రామానికి చెం దిన సురేశ్ ఆవులతో డైరీఫామ్ నిర్వహిస్తున్నాడు. అందులోని ఓ ఆవు అనారోగ్యంతో గురువారం రాత్రి మృతి చెందింది. దీంతో ఆ ఆవుకు సంప్రదాయంగా అంత్యక్రియలు నిర్వహించారు.

IN THE COURT OF THE HON'BLE IX ADDITIONAL DISTRICT AND SESSIONS JUDGE CUM ADDITIONAL METROPOLITAN SESSIONS JUDGE AT : L.B. NAGAR, RANGA REDDY DISTRICT
O.S.No. 1552 of 2022
Between:
Katna @ Alli Sumithra Devi & another ...Plaintiffs
AND
Alli Mallaiah & Others ...Defendants
NOTICE / SUMMONS
To
D5. B.Manohar Reddy, S/o. B.Balakista Reddy, Aged about 57 years, Occupation: Business, R/o. Thirumalapur Village, Kulkacherla Mandal, Vikarabad District.
Please take Notice / Summon that the above named plaintiffs have filed the above suit for partition and separate possession. As per the direction of the Hon'ble Court the plaintiffs publishing the notice in O.S.No. 1552 of 2022 and it is posted on 21-08-2024 for your appearance.
Therefore, make it convenient to present yourself either in person or through an advocate before Hon'ble IX Additional District Judge Cum Additional Metropolitan Sessions Judge's Court at LB Nagar at 10.30 A.M., failing which the matter will be decided as per law.
(BY ORDER OF THE COURT)
T. VENKATESHWAR RAO, Advocate
Mobile: 9703981344.
(COUNSEL FOR THE PLAINTIFFS)

దాడిని ఖండించిన బీజేపీ నాయకులు

పూడూరు, ఆగస్టు 17 : బీజేపీ పూడూరు మండలాధ్యక్షుడు రా ఘవేందర్‌పై దాడిని ఆ పార్టీ నాయకులు ఖండించారు. వెంట నే దాడికి పాల్పడిన కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు ఆనందంతో సహా ఇతరులపై పోలీసులు వెం టనే చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు మాధవరెడ్డి, మాజీ అధ్యక్షుడు సదానందరెడ్డి, పరిగి ఇన్‌చార్జి కిరణ్‌కుమార్, మల్లేశం డిమాండ్ చేశారు. రాఘవేందర్ స్వగ్రామం మండ లం లోని ఎంకేపల్లి కాగా.. ఆ గ్రా మం లోని పేదల భూములను కొందరు ఆక్రమిస్తున్నారని.. గతంలో ఆయన రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేయడంతో దాన్ని దృష్టి లో ఉంచుకొని దాడులకు పాల్పడుతున్నారన్నారు. ఈ ఘటనపై స్థానిక పీఎస్, జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఫిర్యాదు చేసినా పోలీసులు పట్టించుకోవడం లేదన్నా రు. ఎంకేపల్లి గ్రామానికి చెందిన వేణుగోపాల్, రవి, గంగాధర్‌గౌ డ్, రామ్‌చందర్ తదితరులు రాఘవేందర్‌పై దాడికి పాల్పడ్డార ని వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

విద్యార్థులను బడికి పంపించాలి

బొంరాస్‌పేట: మండలంలోని పలు ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల తల్లిదండ్రులతో ఉపాధ్యాయులు సమావేశాలు నిర్వహించారు. ఈ మీటింగ్‌ల్లో బడుల బలోపేతానికి తీసుకోవాల్సిన చర్యలు, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ఆధ్వర్యంలో చేపట్టిన అభివృద్ధి పనులు, విద్యార్థులకు పంపిణీ చేసిన ఉచిత పాఠ్యపుస్తకాలు తదితర అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా పలువురు హెచ్ఎంలు మాట్లాడుతూ విద్యార్థులు క్రమం తప్పకుండా పాఠశాలలకు హాజరయ్యేలా చూడాలని తల్లిదండ్రులకు సూచించారు.

విద్యాలయాల్లో రక్షాబంధన్ వేడుకలు..

భారతీయ సంస్కృతీసంప్రదాయానికి ప్రతీకగా భావించే రక్షాబంధన్ వేడుకను శనివారం తాండూరు నియోజకవర్గంలోని విద్యాలయాల్లో విద్యార్థులు, ఉపాధ్యాయులు ఘనంగా జరుపుకొన్నారు. 'నేను నీకు రక్ష.. నీవు నాకు రక్ష.. మనమందరం దేశానికి, ధర్మానికి రక్ష' అనే నినాదంతో ఒకరికొకరు రాఖీలు కట్టుకున్నారు. ఏబీవీపీ, హిందూ వాహిని ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. పలువురు విద్యార్థులు రాజకీయ నాయకులు, అధికారులకు రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు ఉపాధ్యాయులు మాట్లాడుతూ ఆప్యాయత, అనురాగానికి ప్రతీక రక్షాబంధన్ అని అన్నారు.
-తాండూరు, ఆగస్టు17

పాఠశాలకు ఆటోమేటిక్ బెల్ వితరణ

పాఠశాల అభివృద్ధికి గ్రామస్తులు సహకరించాలని ఇప్పాయిపల్లి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు అన్నారు. శనివారం ఆయన విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశం నిర్వహించా రు. ఈ సందర్భంగా పాఠశాలలో వసతుల కల్పనకు సహకరించాలని ఆయన తల్లిదండ్రులను కోరగా.. షాబాద్ మమతాయాదయ్య ముందుకొచ్చి పాఠశాలకు ఆటోమేటిక్ బెల్‌ను అందజేయగా వారిని ఆయన అభినందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు కిరణ్‌కుమార్, సరిత, శివశంకర్, శ్యాంసుందర్, యాదయ్య, మహ్మద్, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు. -కులకచర్ల, ఆగస్టు 17

భారీ వర్షం

వికారాబాద్, మర్పల్లి మండలాల్లో శనివారం సాయంత్రం భారీ వర్షం కురిసింది. దీంతో సిరిపురం వద్ద వీరన్న వాగు ఉధృతంగా ప్రవహించింది. రెండు గంటల పాటు రాకపోకలు నిలిచిపోయాయి. రోడ్లు జలమ యమయ్యాయి. అనంత పద్మనాభస్వామి ఆలయంలోకి భారీగా వరద నీరు వచ్చి చేరడంతో స్వామిని దర్శించుకునేందుకు వచ్చిన భక్తులకు తీవ్ర ఇబ్బందులు ఏర్పడ్డాయి. -మర్పల్లి/వికారాబాద్ :

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
PLOT FOR SALE
★ కరీంనగర్ హైవే ఫేస్ ఫేసింగ్‌కి DTCP, ఓపెన్ ప్లాట్స్, బెంగళూరు హైవేకి అతి దగ్గరలో అతి తక్కువ ధరలకే ప్లాట్స్ అమ్మబడును. బ్యాంక్ లోన్ Available, ఫోన్: 8885731233, 9948033142.
NT- 326218
KIDNY STONES
★ మూత్ర పిండాల్లో రాళ్ల సమస్యకు ఆపరేషన్‌లేని హోమియో పరిష్కారం, 47 సం॥ అనుభవంతో 100% గ్యారంటీ. జయసూర్య హోమియో క్లినిక్ A Centre for Kidny Stones, Opp: రైల్వే డిగ్రీ కాలేజ్, మెట్రో పిల్లర్ నెం. 1058, తార్నాక, సికింద్రాబాద్. ఫోన్: 9866007924, 9550336677, 040-27000580.
NT- 332617
WANTED
★ త్రివేణి హాంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. Ph: 9160900024 / 9640400073.
NT-325790-All
గమనిక: క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.